మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మార్చి 28: ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని గడి గురుజు ఏజేఎం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ముస్లింలకు స్వీటు తినిపించి, ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, హిందూ-ముస్లింల ఐకమత్యానికి ఇఫ్తార్ విందు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ వై అనూప్‌రావు, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, నాయకులు సజ్జు, బాబా, అస్లాం, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పటిష్ట బందోబస్తు

పోలీసు అధికారితో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 28: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఆయన జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో నైట్ గస్తీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెంపొందుతుందన్నారు. రాత్రి సమయాల్లో పటిష్ట పెట్రోలింగ్‌తో నేరాలను నియంత్రించవచ్చని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను సైతం నివారించవచ్చన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

వార సంతల వేలం

వెల్గటూర్, మార్చి 28: వెల్గటూర్‌లో ప్రతి బుధవారం నిర్వహించే వార సంతకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేకాధికారి శేఖర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా, మండల కేంద్రానికి చెందిన గాజుల చంద్రయ్య రూ. 2.50 లక్షలకు దక్కించుకున్నాడు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి పశువుల వార సంత వేలం పాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన సంగ రామయ్య రూ. 36 లక్షల 11 వేలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాలికను వేధించిన వ్యక్తికి రెండేళ్ల జైలు

కొడిమ్యాల, మార్చి 28: బాలికను వేధించిన మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు కోర్టు కానిస్టేబుల్ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎండీ అంకూస్ 2019లో ఓ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించసాగాడు. అప్పటి ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేశాడు. కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు వాదనలు వినిపించారు. న్యాయమూర్తి నీలిమా నేరం రుజువు కావడంతో అంకూస్‌కు రెండేళ్ల జైలుశిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు వెల్లడించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న డీఎస్పీ రఘుచందర్, పక్కన అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 28: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎస్పీ దురిశెట్టి రఘుచందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎస్పీ రఘుచందర్, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
HOUSE FOR SALE
★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యానగర్‌పురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565
VEHICLE FOR SALE
★MARUTHI SWIFT vxi, bs6, Model: 2021, Vehicle No: TS23E5259, Contact: INDUSIND Bank. Cell: 87905 45692.
NTK-000
CHANGE OF NAME
Vengali Sravanthi W/o. Javvaji Venkatesh S/o. Vengali Ramulu, Mother Name Vengali Latha, H.No. 4-70, Nimmapalli, Konaraopet (Old Name) My Surname & Address Changed to **Javvaji Sravanthi W/o. Javvaji Venkatesh Goud,** H.No. 7-39/4, V/o. Satrajupalle, Vemulawada Mandal Rajanna Sircilla Dist.T.S. (New Name)
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

కోరుట్ల, మార్చి 28: ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసమే ప్రయాణికుల సౌకర్యాల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. పట్టణంలోని బస్టాండులో శుక్రవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, కుర్చీలు, టాయ్‌లెట్లు, తాగునీరు, పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికులను అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ గంగారం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విజయ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మేడిపల్లి, మార్చి 28: మేడిపల్లి మండలం వల్లంపల్లిలోని సబ్‌స్టేషన్ నుంచి శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్మ నవీన్‌రెడ్డి, సాయిని గంగారెడ్డి, జిల్లా రమేశ్, నాయిని రవి, రాజేశ్వర్, దశరథం, లక్ష్మీనర్సయ్య, తిరుపతి, రాజన్న, కృష్ణారెడ్డి, రాజాగౌడ్, సత్తన్న, స్వామిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, జలంధర్, గంగారాజం, నరేందర్, శ్రీను, గంగాధర్, లక్ష్మణ్, కృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

యాదవులంతా ఐక్యంగా ఉండాలి

కథలాపూర్, మార్చి 28: యాదవులంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందామని యాదవ సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు గానవేని మల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని పోతారం గ్రామంలో శుక్రవారం యాదవ సంఘ సమావేశం నిర్వహించారు. యాదవులతో సంఘ సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు రామాంజనేయులు, రాచర్ల రవి, బర్ల మధు, మార్కం రాజేశం, కల్లూరి రమేశ్, రాజేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, మార్చి 28: బుగ్గారం మండలం వెల్గొండ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్నంగా తయారు చేసిన క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా విద్యాధికారి రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేశం, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతపై కేసు

కొడిమ్యాల, మార్చి 28: పూడూర్ గ్రామ శివారులో రైల్వే పట్టాల పక్కన గంజాయి విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పూడూర్‌కు చెందిన ఈదూరి అనోక్ బీహార్ రాష్ట్రంలో షరీఫ్ అనే వ్యక్త వద్ద 150 గ్రాముల గంజాయి కొనుగోలు చేసి, పూడూర్ శివారులోని రైల్వే పట్టాల వద్ద విక్రయిస్తున్నాడనే సమాచారంతో సిబ్బందితో వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. మరో వ్యక్తి పారిపోయినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

మూడు వాహనాలను ఢీకొట్టిన డీసీఎం

కొడిమ్యాల, మార్చి 28: మండలంలోని జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై పూడూర్ గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వస్తున్న డీసీఎం వ్యాన్ అతి వేగంగా వచ్చి రెండు కార్లు, ఒక లారీని ఢీకొట్టింది. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ సందీప్ ఘటనా స్థలానికి సిబ్బందితో వెళ్లి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి సర్కారు కృషి

రాయికల్, మార్చి 28: మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని షాదీఖానా ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యుమ్, ఎంపీడీవో చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- అన్నదాతలను ఆదుకోవాలి
- మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ

సారంగాపూర్, మార్చి 28: రోళ్లవాగు ప్రాజెక్ట్ కింద నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీర్‌పూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సందర్శించిన అనంతరం విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించి త్వరలోనే ప్రాజెక్ట్‌కు షటర్లు బిగిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రాజెక్ట్‌కు షటర్లు బిగించకపోవడంతో నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని శాసన మండలిలో ఎమ్మెల్సీ ఎల్ రమణ ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అటవీ శాఖ మంత్రి స్పందించి అటవీ అనుమతులు ఇప్పించి గేట్లు అమర్చితే ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద సుమారు 15 నుంచి 20 వేల ఎకరాల పంటలను కాపాడుకునే అవకాశం ఉందని మాట్లాడారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణకు రైతుల పక్షాన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోళ్లవాగు ప్రాజెక్ట్‌కు షటర్లు బిగించి, నీటిని నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల అధ్యక్షులు తేలు రాజు, నేరెళ్ల సుమన్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సాగి సత్యంరావు, మెరుగు రాజేశం, మాజీ సర్పంచులు శీలం లింగన్న, రవీందర్, బైరి మల్లేశం, వెంకటేశ్, నాయకులు ప్రసాద్, ప్రభాకర్, గంగాధర్, జగన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

కాయకల్ప బృందంతో కోరుట్ల ప్రభుత్వ దవాఖాన వైద్య సిబ్బంది

కోరుట్ల, మార్చి 28: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను కాయకల్ప బృందం సభ్యులు శుక్రవారం సందర్శించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ప్రతి సంవత్సరం అందించే కాయకల్ప అవార్డును ఇంటర్నల్ పీర్ అసెస్‌మెంట్‌లో భాగంగా దవాఖానలోని వివిధ విభాగాలను సూపరింటెండెంట్ సునీతరాణితో కలిసి బృందం సభ్యులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిల్, అధికారులు బ్లోసమ్, ఝాన్సీరాణి, దవాఖాన ఆర్ఎంవో వినోద్‌కుమార్, శానిటేషన్ ఇన్‌చార్జి డాక్టర్ రమేశ్, వైద్యులు చైతన్య సుధా, నీలోఫర్, కల్యాణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సరళ, లలిత, మేరీ, కవిత, కరుణ, ఫార్మసిస్ట్ ఉదయ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ మర్రి సంతోష్, రాజేందర్ ఉన్నారు.

సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

సారంగాపూర్, మార్చి 28: సంఘ అభివృద్ధికి సభ్యులు తమ వంతు కృషి చేయాలని కేడీసీసీబీ డైరెక్టర్, బీర్‌పూర్ సహకార సంఘం అధ్యక్షుడు ముప్పాల రాంచందర్ రావు పేర్కొన్నారు. బీర్‌పూర్ సహకార సంఘ సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా సహకార సంఘ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు మాట్లాడుతూ, రైతులు తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లించి, సంఘం అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ సమావేశంలో తుంగూర్ కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, ఇఫ్కో సంస్థ ఏరియా మేనేజర్ శ్రీధర్, కేడీసీసీబీ సభ్యుడు మందాటి సాగర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మెరుగు రాజేశం, పాలక వర్గ సభ్యులు ఊరడి కొమురెల్లి, చెరుపూరి సుభాష్, వంగపెల్లి కృష్ణారావు, చల్ల రాజం, రాములు, సతీశ్, రవీందర్, లచ్చవ్వ, పోశం, లక్ష్మి, కార్యదర్శి తిరుపతి, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, మార్చి 28: రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మార్కండేయ, ప్యాక్స్ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్లు కొల్ల నారాయణ, పాలడుగు నరసింహారెడ్డి, గుండ నరేశ్, బోడ భూమరాజం, కుర్మ రాము, కైరం రమణ, ఇన్‌చార్జి సీఈవో కటుకం జగదీశ్, సంఘ సిబ్బంది, సభ్యులు, రైతులు తదితులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ నియామకం

పెగడపల్లి, మార్చి 28: మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ జయంత్యుత్సవ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా బత్తుల ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి బాబు, ఉపాధ్యక్షులుగా దూల దుబ్బయ్య, గుమ్మడి స్వామి, కార్యదర్శిగా గుడివందుల లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా శ్రీరాం అంజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల నాయకులు అంజయ్య, నరేశ్, రాజయ్య, చందు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ

పెగడపల్లి, మార్చి 28: పెగడపల్లి పీహెచ్‌సీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రెండు స్టాఫ్ నర్సు పోస్టులను భర్తీ చేసినట్లు మండల వైద్యాధికారి నరేశ్ తెలిపారు. కొత్తగా నియామకమైన స్టాఫ్ నర్సులు శ్రీలత (ఎన్‌సీడీ), ధనలక్ష్మి (ఎన్‌హెచ్ఎం) శుక్రవారం విధుల్లో చేరినట్లు పేర్కొన్నారు.

హనుమాన్ చిన్న జయంత్యుత్సవాల ఏర్పాట్లు పరిశీలన

కొడిమ్యాల, మార్చి 28: కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ చిన్న జయంత్యుత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులు, మాల విరమణ మండపాలు, చలువ పందిళ్లు, కోనేరులో నీటి సదుపాయం, లడ్డూ, పులిహోర, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ఈవో శ్రీకాంతరావు, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మునీందర్, ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, చంద్రశేఖర్, సునీల్, అర్చకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కోరుట్ల, మార్చి 28: పట్టణంలోని ఓ ఇంట్లో పేకాడుతుండగా సీసీఎస్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని, రూ. 22,920 నగదు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిని కోరుట్ల పోలీసులకు అప్పగించినట్లు సీసీఎస్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రంజాన్‌కు ఈద్గాలను సిద్ధం చేయాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 28: రంజాన్‌ను పురస్కరించుకొని ఈద్గా పరిసరాలను సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అధికారులను ఆదేశించారు. వెంకట్రావుపేట ఈద్గా వద్ద శుక్రవారం పారిశుధ్య కార్మికులు చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థన చేసుకోవడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ముజీబ్, కార్మికులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి జైలు

జగిత్యాల రూరల్, మార్చి 28: వ్యవసాయ విద్యుత్ మోటార్ చోరీకి యత్నించిన కేసులో నిందుతుడికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. వంద జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల రూరల్ మండలం మోతే గ్రామానికి చెందిన అనిల్ ఈనెల 3న పొలం వద్దకు వెళ్లాడు. కాగా, వ్యవసాయ బావికి ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ బోల్ట్‌లను గుర్తు తెలియని వ్యక్తి తొలగిస్తున్నాడు. ఈ క్రమంలో అనిల్ వెళ్లి పట్టుకునేందుకు ప్రయత్నించగా, నిందితుడు గాయపరిచి తప్పించుకున్నాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మోటార్ దొంగిలించిన బోదన్‌లోని ఉత్పల్లికి చెందిన ఫిరాజ్‌ను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీ వాదనలు విన్నారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష, రూ. వంద జరిమానా విధిస్తు జడ్జి శ్రీనిజ కోహిర్కర్ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

కథలాపూర్, మార్చి 28: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యమని ట్రాన్స్‌కో ఎస్ఈ సాలియానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం చింతకుంటలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను ప్రారంభించారు. అనంతరం పొలంబాట కార్యక్రమం నిర్వహించి, మాట్లాడారు. ఇక్కడ ట్రాన్స్‌కో మెట్‌పల్లి డీఈ గంగారాం, ఏడీఈ రఘుపతి, ఏఈలు నవీన్, భూమేశ్వర్, మాజీ ఎంపీటీసీ బొడ్డు బాలు, నాయకులు బైర మల్లేశం, తిరుపతినాయక్, రవినాయక్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు కౌన్సెలింగ్

జగిత్యాల, మార్చి 28: తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్‌రావు, రాధ శుక్రవారం కౌన్సెలింగ్ చేశారు. కొడుకులు బాగా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చి తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

ఇఫ్తార్ విందు

జగిత్యాల, మార్చి 28: జగిత్యాలలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సంఘం సభ్యులు గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్, మహ్మద్ జాఫర్ పాల్గొన్నారు.

కొడిమ్యాల, మార్చి 28: మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు మాజీ సర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి దంపతులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

కథలాపూర్, మార్చి 28: కథలాపూర్ మండలం పోతారం గ్రామ శివారులో అటవీ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపడుతుండగా శుక్రవారం కూల్చివేసినట్లు అటవీశాఖ కథలాపూర్ సెక్షన్ అధికారి ముస్తాక్ అలీ తెలిపారు. అనుమతి లేకుండా అటవీభూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని పేర్కొన్నారు.

ఏడు ఇండ్లల్లో చోరీ

గొల్లపల్లి, మార్చి 28: మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న ఏడు ఇండ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన బలభక్తుల మల్లేశం ఇంట్లో అరతులం బంగారం, 15 తులాల వెండి పట్టగొలుసులు, రంగు లక్ష్మి ఇంట్లో 2 తులాల వెండి, దొంతుల ప్రమీల ఇంట్లో వెండి పట్టగొలుసులు ఎత్తుకెళ్లారు. మిగితా నాలుగు ఇండ్లల్లో ఎలాంటి వస్తువులు పోలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కో-ఆర్డినేటర్ల నియామకం

మేడిపల్లి/కథలాపూర్, మార్చి 28: మేడిపల్లి, భీమారం మండలాల జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రోగ్రాం మండల కో-ఆర్డినేటర్లను నియమిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్టీ ఆయా మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మేడిపల్లి మండల కో-ఆర్డినేటర్‌గా వెలిచాల సత్యనారాయణ, భీమారం మండల కో-ఆర్డినేటర్‌గా ఉరుమడ్ల నర్సయ్య నియమితులయ్యారు. అలాగే, కథలాపూర్ మండల కో-ఆర్డినేటర్‌గా పుప్పాల కొమురయ్యను నియమిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

2న చలో ఢిల్లీ

కథలాపూర్, మార్చి 28: కేంద్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమం తలపెట్టినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ తెలిపారు. కథలాపూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

హెచ్‌సీఈసీ కోర్సు ప్రవేశపెట్టాలి

జగిత్యాల టౌన్, మార్చి 28: తెలంగాణలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఆర్ట్స్ విభాగంలో హె